'శ్రీరామాంజనేయయుద్ధం నాటకం లోని పద్యాలు మైక్‌లోంచి వినపడుతున్నాయి. హాలుముందు జనం క్రమక్రమంగా ప్రోగవుతున్నారు. అందరికన్నా ముందుగా 'డైమన్‌డబ్బా' వాడు వచ్చి తన అట్ట పరచి దీపాలు వెలిగించి డబ్బాను గలగల లాడించడం మొదలుపెట్టాడు. నాటకం చూడాలని వచ్చిన వాళ్లలో కొందరు 'డైమన్‌డబ్బా' వద్దకు వెళ్లారు...

టీ కొట్టువాడు కంచుగ్లాసులో స్పూన్‌వేసి గణగణ లాడిస్తూ కుంపటి వూదసాగాడు. రెండు మూడు బుట్టల్లో పులి బంగరాలు, వేగోడీలు, గారెలు వున్నాయి. ఓప్రక్క సిగరెట్లు, బీడీలు, చుట్టలు, వక్కపొడి పొట్లాలు వున్నాయి. డబ్బుల డబ్బాలో డబ్బులు చప్పుడు చేస్తూనే వున్నాయి. స్టేజి పూర్తయిం తర్వాత సీనరీలు, తెర తగిలిస్తున్నారు కొందరు...మొత్తానికి అది ఓ హాలులా తయారైంది...వెన్నెల లోపల నిరాటంకంగా పడుతుంది.

శ్రీకృష్ణ పాత్రధారి 'సారధి' అరేంజ్‌మెంట్స్ చూస్తూ తగిన సలహాలు యిస్తున్నాడు.

రాత్రి తొమ్మిది గంటలయింది. అయినప్పటికీ 'అర్జునుడు అయిపు లేడు' డ్రామా వేయించే విశ్వేశ్వరయ్య మేనేజిమెంటు గాభరా పడింది. 'గయోపాఖ్యానం' లో అర్జునుడు లేకపోతే ప్రదర్శనం ఆగిపోతుంది. ఏమిచేయాలో మేనేజిమెంటుకు బోధపడలేదు. అందుకు తగినట్లుగనే ఆకాశంలో నల్లనిమేఘాలు ముమ్మరంగా గుమికూడాయి. పంట కోత కొచ్చిన అదనులో మేఘాలు కనుపిస్తే బీదరైతు ఎలా తల్లడిల్లిపోతాడో అలా తల్లడిల్లారు మేనేజ్‌మెంట్‌వారు.

హాలు పరిసరాల్లో అంతకుముందు వున్న వారేగానీ గ్రామంనుంచిగానీ, యితర గ్రామాల నుంచిగానీ జనం

మబ్బుల్ని చూసి ఆగిపోయినట్లున్నారు.

హాలు ముందు డైమన్ డబ్బీ గలగల లాడుతూ వుంది. 'కట్టు నల్లగుండు, యిస్పేట్, కళావర్...' అంటున్నాడు వాడు. చాలా మంది వాడి చుట్టూ మూగరు. మొత్తానికి వాడి కలక్షన్ బాగుంది.

వేడి వేడి వేరుశెనగకాయలు చల్ల గాలికి చల్లబడిపోయినా వాడు మాత్రం అలవాటుపడ్డ అరుపును అనడం మాన లేదు. మైక్‌లో నుంచి పాటలు మాత్రం జోరుగా వస్తున్నాయి.

ఆకాశం కారుమబ్బులతో నిండి పోయింది.

అప్పుడప్పుడు మెరుపులు, దానివెంట వురుములు బయల్దేరాయి, నాటకం ఎలా జరుగుతుందో చూద్దామన్నట్టుగా.

అంతవరకు అక్కడ చేరిన వారిలో 'వర్షం తప్పదు' అనే భావం స్థిరపడింది. నాటకానికని తెచ్చిన డబ్బుల్ని డైమన్ డబ్బాలో వేసి తమ అదృష్టాన్ని పరి క్షించుకునేందుకు వెళ్తున్నారు. కొందరు టీ కొట్టు చుట్టూ ముట్టడి వేసారు.

అర్జున పాత్రధారి అర్జునరావు అంతులేడు...పోన్లే యెటూ యీ ప్రదర్శనం ఆగిపోయేటట్లుంది. ఆ పాత్రధారి కిచ్చే డబ్బు మిగిలిపోయింది — అను కున్నారు మేనేజ్‌మెంట్‌వారు.

ఉన్నట్టుండి డైమన్ డబ్బీ దగ్గరుండే డబ్బా దీపాలు ఆరిపోయాయి. టీ కొట్టు లోని కుంపటిలో నిప్పులు చిటచిటలాడుతూ రవ్వలు స్థానభ్రంశం చెందాయి... పెద్ద గాలి వీయడం ప్రారంభమైంది, కరంటు ఫెయిలయింది.

పది నిముషాలు భీభత్సంగా వాయు విజృంభణం జరిగిన తర్వాత ప్రకృతి శాంతించింది.... విద్యుత్ సరఫరా అయింది...ఆకాశాన మచ్చుకైనా నల్ల మబ్బు లేదు. ప్రశాంత వాతావరణం యేర్పడింది.

మైక్ హై వాల్యూంలో పాడుతుంది.

గంట పదయింది. బుకింగ్ యింకా తెరవలేదు. ముందుగా టిక్కట్లు కొన్న వారు హాల్లో కూర్చోవాలని తొందర పడుతున్నారు. అర్జునుడు రాలేదనే విషయం అంతవరకూ దాచగలిగారు. ఆ గ్రామంలో ఎవరేనా గయోపాఖ్యానంలోని అర్జునుడి పద్యాలు పాడేవారున్నారేమోనని అన్వేషణకు పోయారు కొందరు. అర్జునుడు అబ్బెంటని ఎలాగో తెలిసిపోయింది.

డైమన్ డబ్బాలో డబ్బులు పోగొట్టు కున్న ప్రముఖులు సహితం హాలుమీదకు దండయాత్ర చేసారు.

'బుకింగ్ తెరవండి!' కొంతమంది అరిచారు.

'అర్జునుణ్ణి చూపెంచండి!'

రెచ్చిపోయిన కొందరు హాలుచుట్టూ కట్టిన తడికలను లాగివేయాలని ప్రయత్నిస్తే, కొందరు త్రాగితందనాలాడుతూ బూతులు తిట్టడం ప్రారంభిస్తే, టికెట్స్ తీసికొని డబ్బు వాపస్ చేయ మని మరికొందరు దబాయించసాగారు.

మేనేజిమెంటు గడగడలాడింది. జవాబు చెప్పలేకపోయింది. ఇంతలో దడ దడలాడుతూ వో టాక్సీ హాలుముందాగింది.

అందులోనుంచి అర్జునుడు దిగాడు. ఆయాసపడుతూనే విషయం తెలుసుకుని అందరిని శాంతపరిచాడు. మేనేజిమెంటు వారివైపు సగర్వంగా చూశాడు.

'ఆలస్యమైందిగదూ! సాయంత్రం లాస్ట్‌బస్ తప్పిపోయింది. టాక్సీ వేసుకుని వచ్చాను. ఇదీ మధ్యలో చాలా ట్రబుల్ యిచ్చింది... ఎలాగో సకాలానికి చేరాను... టాక్సీవాడికి ఫేయిర్ యిచ్చి పంపండి' అని గ్రీన్‌రూం అనబడే ఆ పాకలోకి వెళ్లి పోయాడు సకాలానికి వచ్చానని సగర్వంగా చెప్పుకునే ఆ సత్పురుషుడు.

మేనేజిమెంట్ వారు ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు—ఎవరి చేతిలోనూ టాక్సీ వాడికిచ్చేంత డబ్బు లేదు.

'నాటకం చూడు... అయింతర్వాత నీ డబ్బు నీకు తప్పక యిస్తాం' అన్నాడు మేనేజిమెంటులోని పెద్ద విశ్వేశ్వరయ్య.

'వీల్లేదండి! యిప్పటికే చాలా ఆలస్య మైపోయింది ... యిలాంటి డ్రామాలు చూడాలంటే నా కిష్టంలేదు. తలనొప్పి వస్తుంది. అంతేగాదు యే కారణంవల్లనైనా నాటకం ఆగిపోయి గలభా జరిగితే ఈ మొరటు మనుష్యులు నా కారుని గుజ్జు చేస్తారు' అన్నాడు చార్మినార్ సిగరెట్ పొగ పీలుస్తూ గొట్టం ప్యాంట్ టాక్సీ డ్రైవర్ కాలరు సర్దుకుంటూ.

ఈ సంఘటనలన్నీ చూశాక సారధి మనస్సు బాధపడింది.

'బుకింగ్ తెరవండి! వసూలైన సొమ్ముతో ముందు టాక్సీడ్రైవర్ని పంపెయ్యి' అని మేనేజిమెంట్‌వారికి ధైర్య వచనాలు చెప్పాడు సారధి.

బుకింగ్ తెరిచారు. అరవైయిదు రూపాయలొచ్చాయి.

'సమయానుకూలంగా రేట్లు పెంచ బడును' అని నోటీసుల్లో వ్రాయించిన దానికి భిన్నంగా రేట్లు తగ్గించి అమ్మ మని సలహా యిచ్చాడు సారధి.

మైక్‌లో రేట్లవివరం అనేక పర్యాయ ములు చెప్పబడింది. టాక్సీడ్రైవర్ కివ్వాల్సినది యిచ్చేసారు, వాడు సిగరెట్ తాగుతూ ఎవరితోనో బాతాఖానీలో పడ్డాడు.

'సారధిగారూ! మీరు ఓసారి అర్జునుణ్ణి ఒప్పించండి!' అని ప్రాధేయ పడ్డాడు విశ్వేశ్వరయ్య.

'ఏం?' ఆశ్చర్యపోతూ అడిగాడు సారధి.

'ఆయన ముఖానికి రంగు పూసుకో వటం లేదు.'

'ఎందుకని?' పరిస్థితి కొద్దిగా అర్థమైంది సారధికి.

'ముందుగా డబ్బు...' నీళ్లునములుతూ అన్నాడు విశ్వేశ్వరయ్య. తనకూ అడ్వాన్స్ తప్ప మరేమి ముట్టలేదు. అయినా తాను వేషం వేసుకున్నాడు. తనకు తెలుసు పరిస్థితి. అలాగే కొంచెం ఆలస్యంగా వచ్చినా అర్జునరావుకు కూడా తెలుసు. కానీ యిలా మొండిపట్టుదల పట్టడంటే —అర్థంగాక సారధి అర్జునరావుని సమీపించాడు.

'అర్జునరావ్! మేకప్ కానివ్వు. టైమవుతుంది ... ప్రేక్షకులు యీలలు వేయడం వినిపించలా?' అన్నాడు సారధి.

సుభద్ర మేకప్ పూర్తిచేసుకుని అద్దంలో తన అందాన్ని, అలంకరణను చూసు కుంటూ వుంది యేవో రాగమాలాపిస్తూ.

'టైమవుతుందని తెలుసు సారధీ!... ఏదీ మనకింకా డబ్బు ముట్టందే!' అన్నాడు.

# బాగుపడే దెప్పుడు?

సారథి ఆప్యాయంగా అతని భుజంపై యివేసి—'చూడు అర్జున్‌రావ్! మబ్బులు కమ్మటంవల్ల జనం నాటకం జరగదని భావించి సరిగా రాలేదు. ఇలాంటపుడు విశ్వేశ్వరయ్య యేం చేయగలడు చెప్పు. ఆయన యెంత వష్టపడుతున్నాడో అర్థం చేసుకో. ఆయన స్థానంలో నువ్వుంటే యేం చేసేవాడివి చెప్పు ! నువ్వు ఎచ్చిన టాక్సీకి డబ్బుల్లేక బుకింగ్ వోపన్ అయింతర్వాత యివ్వాల్సి వచ్చింది... కమాన్ రంగు వేయించుకో...కానివ్వు... మేమంతా సిద్ధం కాలేదూ !' అన్నాడు.

'మీ విషయం వేరు...' అన్నాడు తల బిరుసుగా అర్జునరావు, పైగా కొద్దిగా త్రాగికూడా వున్నాడు.

సారథికిసారి కోపం కలిగింది—'మీ విషయం వేరు' అనడంలో 'మీ రంతా నటనా సామర్థ్యం లేనివాళ్ళు. నేనొక్కణ్ణే మహానటుణ్ణి. మీరు ముఖానికి రంగు పూసుకుని స్టేజి ఎక్కితే చాలు యింకేమి అక్కర్లేదని దానికే మురిసి పోయే అల్పులు!' అనే నిరసన, తుస్కార భావం వుందనుకున్నాడు.

'సర్లే! మేమేదో జూనియర్లం... అర్జునరావ్! నువ్వు రాలేదని తెలిస్తే జనం యెంత భీభత్సం చేయబోయారో నీకు తెలుసు. నీవల్ల నాటక ప్రదర్శనం అగిపోతే ప్రేక్షకులు యెంత పైశాచికంగా ప్రవర్తిస్తారో వూహించు. ఈ కుర్చీలూ, బెంచీలూ విరగ్గొట్టారు. హాలు తగుల బెట్టేందుకైనా వెనుదీయరు. ఎందు కంటే హాలు వూరికి దూరంగా వుంది. ఊళ్లోనేవుంటే చుట్టుప్రక్కల యిండ్లు తగలబడ్తాయని జంకేవారు.

'అర్జున్‌రావ్! విశ్వేశ్వరయ్య నాటక ప్రదర్శనాభిలాషి. అలాంటి వాళ్ళు వుంటేనే మనలాంటివాళ్ళు బ్రతుకుతారు. వాళ్ళే లేకపోతే మనం వీధి నాటకాలు వేసుకునేందుకుకూడా పనికిరాము ఆంధ్ర నాటక కళామతల్లి పచ్చని మాంగల్యంతో పసుపు కుంకుమలతో కళకళలా డుతూ వుండాలంటే విశ్వేశ్వరయ్య లాంటివాళ్ళు నష్టపడిపోకూడదు. కళాకారులమైన మనమే విశ్వేశ్వరయ్య పరిస్థితి నర్థంచేసుకోలేక సానుభూతి చూపి సహకరించకపోతే యేం బావుంటుంది చెప్పు.

'నువ్వీ వేషం వేయాల్సిందే. లేకపోతే నీ తల్లిలాంటి యీ నాటక కళామతల్లిని అవమానించినవాడవుతావు. ద్రోహం చేసిన వాడవుతావు...లే! రంగు పూయించుకో!' అన్నాడు ఆవేశంగా సారథి.

'ఇదో మిష్టర్ సారథి! నీకు యిలాంటి విశ్వేశ్వరయ్యలాంటివాళ్ళ విషయం పూర్తిగా తెలుసు...నాటకం అయింతర్వాత లేనిపోనివన్నీ కల్పించి, హాలు ఫుల్లయినా కలెక్షన్ నిల్లని...అందరూ ఫ్రీగా వచ్చినవాళ్లేనని...నష్ట మొచ్చిందని ఏడుపు ముఖంతో పదో పరకో చేతిలో పెట్టి పంపుతారు...ఏంచేస్తాం అప్పుడైతే వచ్చినవరకూ జమ అని తీసుకోవాల్సిందే. ఎందుకైనా మంచిది. ముందుగా వసూలు చేసుకోవడం ఉభయ శ్రేయస్కరం...బ్రదర్! అనుభవంమీద చెపుతున్నాను. అంత్య నిష్ఠూరంకన్నా ఆది నిష్ఠూరం మంచిది' అన్నాడు అర్జున్‌రావ్.

'అయితే నీ నిర్ణయం మారదా?' సారథి కోపంగా అన్నాడు.

'డబ్బు చేతిలో పడందే మారడం దుర్లభం!'

'నిన్ననుకుని లాభం లేదు ...నీ లాంటివాణ్ణి కరుణించి బాగా అభినయం చేయగలిగి, పాడగలిగిన శక్తినిచ్చిందే ఆ కళామతల్లి ననుకోవాలి...సరే! యింక నీకెంత రావాలో చెప్పు నేనిస్తాను' అన్నాడు సారథి.

'అడ్వాన్సు యిచ్చింది ముప్ఫయి... మిగిలిన ఎనభైఆరు యిచ్చేయ్'

'అలాగే! ఆ ఎనభైఆరులో టాక్సీ ఛార్జి పాతిక పోతే మిగిలింది నేనిస్తాను... లేచి రంగు పూయించుకో!' అన్నాడు సారథి.

'టాక్సీ ఛార్జి అందులోంచి తీసెయ్యడం భావ్యంగాదు' అన్నాడు అర్జునరావు మెత్తపడుతూ.

'ఎందుక్కాదు? నిన్ను బస్‌లో రమ్మన్నారుగానీ టాక్సీలో ఎవరు రమ్మన్నారు. నీ యిష్టమొచ్చినట్లు హెలికాప్టర్‌లో వస్తానంటే ఆ సొమ్ము ఎవరు భరిస్తారు?' తీక్షణంగా అడిగాడు సారథి.

'సారథీ! నేను టాక్సీ వేసుకుని వచ్చి విశ్వేశ్వరయ్యను కాపాడాను లేకపోతే చాలా నష్టం జరిగేది.'

'నిజమే అర్జున్‌రావ్! బాగా డబ్బు వచ్చుంటే విశ్వేశ్వరయ్యగారు టాక్సీ ఖర్చు భరించేవారే ... యేం చేద్దాం!' అన్నాడు.

'సరే! మిగిలిందేది? యిలా యివ్వు?' అడిగాడు చేయిచాపి.

'ఇప్పుడు మాత్రం నాదగ్గరలేక్కడుంది తర్వాత యిస్తాను.'

ఇతను మన ఆఫీసులో పన్జేసే అతనేనండి-
నెలరోజులు జ్వరం పడి లేవడం మూలాన
గుర్తుపట్టలేనంతగా మారిపోయాడు!

ఆరోగ్య సౌభాగ్యములకు
మహిళలు ఆధారపడునవి
ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో
**లోధ్ర**
గర్భ పోషణకు, సుఖ ప్రసవమునకు
**గర్భరక్షక**
వేవిళ్ళకు, మలబద్ధకమునకు
**మాదీఫల రసాయనం**
ప్రసవానంతరం బలమునకు, క్షీరవృద్ధికి
**సౌభాగ్య శొంఠి**
68 సంవత్సరములకు పైగా
ప్రసిద్ధి చెందిన ఔషధములు.
కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్
మదరాసు-14.
ఏజెంట్లు
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ.

ఇండియాలో మొదటి దఫా
E-70 సెంట్స్ రూ. 100/-ల్లో

3 బ్యాండ్, ఆల్ వరల్డ్
పోర్టబుల్ ట్రాన్సిస్టర్
2 ఏండు గ్యారంటీ)
కొది స్టాకే గలదు.
వ్రాయుండు లేక కలుసుకోండి.
EVERY ELECTRONICS
INDUSTRIES,
922, Kucna Rohilla Khan,
Darya Ganj, Delhi—6.

జ్యోతికాజల్
మంచిగంధం కాటుక

నీమ్‌మందార్
మందారనూనె
జీనత్
(సెంటు)
SRINIVAS
అన్నపూర్ణాఫార్మసీ * విజయవాడ-2

# బాగుపడే దెప్పుడు?

'అయితే నీక్కూడా ముట్టలేదన్న మాట!' అన్నాడు ఆశ్చర్యపోయి.

'లేదు! కానీ! ఆలస్యమై పోతుంది' అన్నాడు సారధి.

'ఐయాం సారి బ్రదర్!' అని గబగబ మేకప్‌మాన్ ముందుకుపోయి కూర్చున్నాడు అర్జున్‌రావ్.

తన కాళ్ళు పట్టుకున్న విశ్వేశ్వరయ్యను చూసి సారధి ఉలిక్కిపడ్డాడు.

'విశ్వేశ్వరయ్య గారూ! మీరు పెద్దవారు...యేమిటిది? లేవండి!' అన్నాడు లేవదీస్తూ.

'కాదు బాబూ! మీరు సాక్షాత్తు శ్రీకృష్ణ పరమాత్మలే — ఆనాడు ద్రౌపదిని అవమానంనుంచి కాపాడినట్లు నన్నీనాడు కాపాడావ్, నన్ను రక్షించారు. సారధిబాబూ! మీ మాటలవల్ల మేరు పర్వతంకూడా చలిస్తుంది. మహాసముద్రాలైనా క్షణం స్తంభించి పోతాయి. మీ వాక్కులో అంత అమోఘమైన శక్తివుంది...' అన్నాడు ఆనందాశ్రువులు ప్రవహిస్తుండగా విశ్వేశ్వరయ్య.

శ్రీకృష్ణుని వేషంలో వున్న సారధి విశ్వేశ్వరయ్యకు ధైర్య వచనాలు చెపుతూ దూరంగా తీసుకపోయాడు,

సుభద్ర సారధి — విశ్వేశ్వరయ్యలను చూస్తూ వుండిపోయింది.

'సారధి వ్యక్తిత్వం, మూర్తిమత్వం సుభద్రకు నచ్చాయి, సారధి నచ్చాడు. సారధితో అంతగా పరిచయం లేకపోయినా—యీ నడుమ నాలుగైదు నాటకాలలో యిద్దరి కాంబినేషన్ కుదిరింది.

కమ్మని కంఠస్వరం, చక్కని అభినయంతో ప్రేక్షకుల్ని ముగ్ధుల్ని చేసి మైమరపించే శక్తి సారధి కుంది. ఈ నడుమ రంగస్థలంపై సారధి ప్రవేశించగనే హాలంతా ప్రేక్షకుల కరతాళ ధ్వనులతో మారుమ్రోగిపోయేది. సారధి స్వతహాగా అందగాడు. శ్రీకృష్ణ పాత్రలో అతడు జీవిస్తాడని కొందరంటే— అతనిలోనే శ్రీకృష్ణ పాత్ర జీవిస్తుందని మరి కొందరు అంటారు.

సారధి వివాహితుడు. భార్యా, యిద్దరు పిల్లలున్నారని సుభద్రకు తెలుసు—సారధికి మరేం వుద్యోగం లేదు. నాటకాలాడ్డమే అతని జీవనోపాధి. ఈ నడుమ బాగా పేరొక్కి వచ్చాడు. పైగా తీసుకునే కట్నం విషయంలో ఖచ్చితం లేకపోవడం వల్ల ప్రతి నాటక కంపెనీ సారధినే బుక్ చేసుకొంటున్నాయి. అందువల్ల యీ నడుమ రోజుమార్చి రోజు గానీ, రెండు రోజులకోసారి గాని ప్రోగ్రాం వుంటునే వుంటుంది. వస్తుతః మంచివాడు, సహృదయుడు కావడం వల్ల డిమాండ్ పెరిగింది. సారధి బిజీ ఆర్టిస్టు అయిపోయాడు.

అర్జునరావ్ మేకప్ పూర్తయింది ... మరో సారి సీసా మూతివిప్పి నోటి కంటించుకున్నాడు...ఎంత సేపటికీ తీయకపోవడం గమనించి సారధి లాగివేసాడు.

'బావా! యిక చాలు — ఎక్కువైతే తబ్బిబ్బవుతావు పదపద 'నాటక ఫక్కీలో అని సీసా మూసాడు సారధి.

అప్పటికే కాస్త ఎక్కువే పడింది డోస్.

అర్జునరావ్ కళ్ళు అరుణవర్ణం దాల్చాయి. నిషా ఎక్కువై తూలి పడబోయి నిలద్రొక్కుకుని సారధి వైపు చూసి నవ్వాడు.

'అర్జున్‌రావ్! త్రాగకుండా స్టేజీ ఎక్కలేవు...యేం చేస్తావ్? మోతాదుగా పుచ్చుకుంటే యీ అవస్థ వుండదుగా' అన్నాడు.

'సారధీ! అలవాటయిపోయింది ... అయినా నీకేం భయం అక్కర్లేదు నేను బాగా నిలబడి పాడగలను...చూపించమంటావా?' అన్నాడు రాగమాలాపించబోయి.

'ఇప్పుడు వద్దులే ...టైం అవుతుంది ... ఆఖరుగంట కొట్టండి!' అని స్టేజీమీదకు వచ్చాడు సారధి, అందర్నీ తీసుకుని. ఆర్కెస్ట్రా సిద్ధమైంది. హార్మొనిస్టు ఆఖరుసమ్మలాగి బీడి సవతల పారేసాడు. తబలిస్టు సుత్తి తీసుకుని తబలాను సరిచేసుకోవడం మొదలుపెట్టాడు అప్పుడు.

రికార్డులు ఆపివేసారు.

సారధి కర్పూరం వెలిగించాడు తెర వెనుక.

'పరబ్రహ్మ'...తో తెర తొలగింది.

విశ్వేశ్వరయ్య — 'ఎంతమంది దోస్ ఫ్రీగా వచ్చేది?' అని పెద్దగా గెట్టు

గ్గర అరుస్తున్నాడు.

మామూలుగా గౌరవనీయులకు యిచ్చే కాంప్లిమెంటరీ పాస్‌లుగాక, పబ్లిసిటీకై వెళ్లిన రెండెడ్లబండివాడి తరవున కొందరు, గేట్లదగ్గర టిక్కట్లు పుచ్చుకునేవాళ్ల తరవున మరికొందరు, నటీనటుల తరవున కొందరు మైక్‌వాడి తరవున యిద్దరో ముగ్గురో, డెకరేషన్ పార్టీవాళ్లు, వాళ్లతరవున సభ్యులు... యిలా సగంమందిదాకా ఫ్రీగనే నాటకం చూడాల్సివచ్చింది.

ఇంకో తడిక కన్నంలోంచి దూరి వచ్చేవాళ్లు, హాలుకు స్థలాన్ని యిచ్చిన వాళ్లు ... వీళ్లతోనే హాలు సగం నిండుతుంది.

నాటకం జోరుగా సాగుతుంది. హాలులో వెన్నెల నిరాటంకంగా కురుస్తుంది ... టిక్కట్లు కూడా షుమారుగా అమ్ముడుపోతూనే వున్నాయి. రెండెడ్లబండ్లపై కొంతమంది వస్తూనే వున్నారు.

హవుస్ పుల్లయింది— కలక్షన్ డల్ అంటుంది మేనేజిమెంటు. విశ్వేశ్వరయ్య డబ్బులు లెక్క చూసుకుంటూ వున్నాడు.

వెనుక వరుసల్లోనివాళ్లు మెల్లమెల్లగా ముందు వరసలోకి దూకుతున్నారు.

డైమన్ డబ్బావాడు దీపాలు ఆర్పేసి— అట్ట కట్టేసాడు. చాలా డబ్బులు పోగొట్టుకున్నవాడొకడు బీడి ఖర్చుకు బతిమిలాడుతూ వున్నాడు ... వాడు ససేమిరా అంటున్నాడు.

గేట్లు వదిలేస్తారు ... నాటకం సగం మంచయినా చూడొచ్చు అనుకున్నవారు మెయిన్‌గేట్లుముందు తారట్లాడుతూనే వున్నారు.

బుకింగ్ మూసివేసారు. విశ్వేశ్వరయ్య లెక్క చూసుకుని హాలు బయటకువచ్చి చూసి గేట్లు తెరిచేయండని చెప్పాడు.

బయట వున్నవాళ్లంతా లోపలికి జొరబడ్డారు. డైమన్ డబ్బావాడు కూడా లోపలికివచ్చి కూర్చున్నాడు.

ఈలలు — అరుపులు మధ్య మధ్యలో ఒన్స్‌మోర్‌లతో ఆర్టిస్టులు విసుగుజెంది అలసి పోయారు.

సారధి, అర్జున్‌రావ్, సుభద్రలు రసవత్తరంగా నటించారు. సుభద్ర రాయబారం బావుందని సారధి మెచ్చుకున్నాడు.

నాలుగవుతుందనగా నాటకం ముగిసింది—సినిమా పాటలు పాడమని ప్రేక్షకులు బలవంత పెట్టేసరికి చేసేదేంలేక సుభద్ర పాడవలసి వచ్చింది. నాటకంలో సినిమాపాటలు పాడమనేసరికి సారధి కొంచెం బాధపడ్డాడు. జనం పలుచబడ్డారు. కొందరు సుభద్రచుట్టూ చేరి ఏవో అడుగుతున్నారు. సుభద్ర చేతులెత్తి నమస్కారం చేసి బతిమాలిం తర్వాత ఆ కొందరుకూడా వెళ్లిపోయారు.

అందరూ వేషాలు తీసివేసి ముఖం కడుక్కున్నారు.

'సారధిగారూ ! యీ నాటకంవల్ల నేను నష్టపోలేదు...అదే నాకు వచ్చిన లాభం...యిక మీకు...' అంటూ విశ్వేశ్వరయ్య కొంత డబ్బు యిచ్చాడు. సారధి లెక్క చూసుకున్నాడు—ఏభై రూపాయలు.'

'మరేమనుకోకండి ! నన్నేం చేయమంటారు...దానికి దానికి సరిపోయింది ...యింకా చేతిడబ్బులు పడేటట్లున్నాయి;' అన్నాడు దీనంగా 'కలక్షన్ బాగానే వున్నట్లుంది !' అన్నాడు సారధి జేబులో డబ్బు పెట్టుకుంటూ.

'అందరికి ఎఫ్. ఎస్. లే ఫ్రీగా ఆఖరున అందర్ని వదిలేసాం !' అన్నాడు.

'విశ్వేశ్వరయ్యగారు ! యీ పద్ధతి మార్చాలి ... నాటకం పూర్తయిందాకా గేట్లు మూసే వుంచాలి...ఎటూ కొంచెం జరిగింతర్వాత వదిలేస్తారు వెళ్లి చూడొచ్చు అనే భావం చాలా మందికి వుంటుంది...దీనికి ప్రేక్షకులను అలవాటు పడనీయకూడదు.' అన్నాడు.

విశ్వేశ్వరయ్య చిన్న నవ్వు నవ్వాడు.

సుభద్రమాత్రం డబ్బు విషయంలో పేచీ పెట్టుకుంది. ఆమెకు మొత్తం డెబ్బయి రూపాయలు యివ్వక తప్పలేదు.

ఇలా చాలావరకూ తగ్గించి యివ్వడం జరిగింది.

'నే చెప్పలా ! అందుకే ముందుగా డబ్బు తీసుకోమన్నాను...డబ్బు తగ్గిన వాళ్లంతా విశ్వేశ్వరయ్య నెత్తి వెంట్రుకలు లాక్కోండి !' అని అర్జునరావు నవ్వాడు.

అర్జునరావు తన చేతిలో యాభై పెట్టడంతో ఖుస్సుమన్నాడు.

'అంత చేతగానివాడివి యీ ప్రోగ్రాం పెట్టుకోకపోతే యేం ?' మా బాధ నీకేం తెలుసు...స్టేజీమీద గొంతు చించుకున్నాం గానీ నీయింటికి ముష్టికి రాలేదు...ఇదో సారధీ! ఇలా తగ్గించి యివ్వడం కళాకారుణ్ణి అవమానించినట్లు కాదూ... మీ నాటక కళామతల్లిని అగౌరవ పరచినట్లు కాదూ! కళాకారుడి ప్రతిభకు తగిన పారితోషికం, ప్రతిఫలం యివ్వకపోతే కళామతల్లి హర్షిస్తుందా? ఇలా చేస్తూ వుంటే కళాకారుడు ఉత్సాహంగా ముందుకెలా వస్తాడు?...టాక్సీ డబ్బులు తగ్గించారు...యింకా తగ్గిస్తే నేను పుచ్చు



# బాగుపడే దెప్పుడు?

కోసం...నువ్వు నేరి పుచ్చుకోవచ్చు
నీ విషయం వేరు...నాకూ నీలా యిద్దరే పిల్లలే అయితే నేను సరిపుచ్చుకునే వాణ్ణి, నాకూ నీలా ఫూ సీసాల ఖర్చు లేకపోతే నేనూ సర్దుకుందును...సారధీ! నేనిస్తానని మాటిచ్చావ్...యిస్తే అంతా యిచ్చే టట్లు చూడు...ఆ!' అన్నాడు కోపంగా అర్జునుడు. సారధి విశ్వేశ్వరయ్య వైపు చూశాడు.

విశ్వేశ్వరయ్య జేబులోంచి డబ్బుతీసి—'రేపు ఫూ కుర్చీలూ, బెంచీలు బస్‌లో పంపించేయాలి...ఆ లగేజ్‌కు, ఫూహాలు ఖూడదీయించేదానికి...మీకు కాఫీ ఖర్చులకు మిగిలాయి' అన్నాడు.

సారధి అర్జున్‌రావు చేతిలో తన జేబులోని డబ్బులోంచి పదకొండు రూపాయలు తీసి యిచ్చాడు.

సుభద్ర ఆశ్చర్యంగా సారధిని చూసింది...సిగ్గుపడిందికూడా తాను పేచీ పెట్టిన విషయం గుర్తుకు రాగానే.

'ఇక మీరు పదండి!' అన్నాడు విశ్వేశ్వరయ్య భారంగా. సారధి సైం చూసుకుంటూ ఆవులించాడు.

'ఇక జన్మలో మళ్ళీ నాటకాల గొడవ మెత్తుకోను బాబూ!' అని విశ్వేశ్వరయ్య వరితోనో అంటుంటే విని సారధి బాధగా నవ్వుకున్నాడు.

'అమ్మగారూ! మీరిక వస్తారా?' అడిగాడు సుభద్రను ఓ ప్రబుద్ధుడు.

'ఎవరతను? ఎక్కడికి రమ్మంటున్నాడు?' సారధి సుభద్రను అడిగాడు.

'మాకు తెలిసినవారొకరు ఫూ గ్రామంలో వున్నారు...పడుకునేందుకు వస్తానని చెప్పాను' అంది సిగ్గు నభినయిస్తూ.

సారధికి విషయం అర్థం అయింది—ఆమెపై కోపంకూడా వచ్చింది. 'ఇలా రెండువిధాల సంపాదించడం మొదలుపెట్టబట్టే, నటీమణులు మేడల్లో వుంటున్నారూ, కార్లలో తిరుగుతున్నారు' అనిపించింది.

'వెళ్ళయితే పడుకునేందుకు...మంచి పడక సిద్ధంచేసి వుంటారు...ఎన్నాళ్ళనుంచి తెలుసోమరి' అన్నాడు ఫూసడింపుగా.

'అరరే! మీకిష్టం లేకుండా వున్నట్లుందే! అలా అయితే మానేస్తానులెండి! ...అరేయ్! నేను పడుకునేందుకు రానన్నానని చెప్పు...వెళ్ళు...' అని సారధిని చూస్తూ క్రింది పెదవిని పైపంటితో కొరికింది సుభద్ర.

విశ్వేశ్వరయ్య చూపిన మేడపైగదుల్లో శయనించారు అందరు. అర్జునరావు సీసామహిమతో యిహాన్ని మరచిపోయాడు. తెల్లారేందుకు యిక అరగంట వ్యవధి వుందనగ సుభద్ర సారధి దగ్గరకు వచ్చింది.

'ఏం? యిలా వచ్చావ్!' అన్నాడు సారధి అనుమానంతో.

'బావుంది! అంత పెద్దగా మాట్లాడా రెందుకూ? నేను ఆలస్యంగా వచ్చాననా... మరి అందరూ నిద్రపోవద్దూ!' అంది.

'అంటే?'

'సారధిగారూ! మీ అభిప్రాయం గమనించే నేనే అక్కడికి పడుకునేందుకు రానని చెప్పి పంపాను...మీరు నన్ను కోరుతున్నారు గదూ! అందుకే వచ్చాను... అటువైపుగా సామానులగది ఖాళీగా వుంది...వెళ్దాం రండి!' అంది. సారధి బాధగా నవ్వాడు!

'ఇదో అమ్మాయ్! మీరంతా యెందుకు నాటకాల్లో నటించి నాటక సంస్థకు, నాటక కళామ తల్లికి, కళాకారులకు చెడ్డపేరు తెస్తారు?... మీ ఈ వ్యాపారం నిరాటంకంగా జరిగేందుకు ఈ నాటకాలను యెందుకు తెరచాటుగా చేసుకుని నాటక వ్యవస్థను కలుషితం చేస్తారు?

నీకు అందమైన రూపం, అందుకు తగ్గట్టుగనే తగిన అభినయంతోపాటు గాత్ర సంపదకూడా ఆ భగవంతుడిచ్చాడు. నీ అందంతో ప్రేక్షకులను అల్లరి చేయకుండా అదుపులో పెట్టాలిగానీ వెర్రి వాళ్ళనుచేసి నీ పొందు కోరేలా, ప్రవర్తించకూడదు. నీ అభినయంతో ప్రేక్షకులు నాటకం చూస్తున్నామనే విషయం మరచిపోవాలిగానీ వెర్రిమొర్రి వూహలతో వారి అంతరంగం గంతులేయకుండా వుండేందుకు నీవు తగు శ్రద్ధ తీసుకోవాలి. నీ గానంతో వాళ్ళు మురిసి పరవశులై నీలోని కళా నిపుణతను ప్రశంశించి పుత్రికాభావంతో ఆశీర్వదించేలా చేసుకోవాలి ... అప్పుడే నీవు చరితార్థవవుతావు.

అసలే మనకు రాత్రిళ్ళు పని...అలసిపోయి వుంటాము, ఆరోగ్యాన్ని దూరం చేసుకుంటూ వుంటాం. నువ్విలా ప్రతి ప్రోగ్రాంలో ఐహిక సుఖాలు చూసుకుంటే నీ ఆరోగ్యం యేం బాగుపడుతుంది చెప్పు. ఈ నాటకకళ యింత అధ్వాన్నంగా తయారయేందుకు కారణం మనమే. డబ్బు పడందే రంగు పూసుకోని వాళ్ళు, సీసాలేందే స్టేజీ ఎక్కనివాళ్ళు యిలా నీలాంటి వాళ్ళూ వుండబట్టే మన ఆంధ్రనాటక రంగం గ్రామసీమల్లో యిలా అఘోరిస్తుంది. డ్రామా నటీనటుల పేరు

ఇదుగో నయ్యా - 'నువ్వు ఏవాడికి పలకేనా
కాను - చేసోతా ఇల్లు ఖాళీ అన్నా చేయ్!

ప్రతిష్టలు మంటగలసి పోతున్నాయి. నాటక కళాకారులయెడ చులకనభావం ప్రబలంగా పెరిగిపోవడానికి మన ప్రవర్తనే కారణం అవుతుంది.

పసివానవు, పైకి రావలసిన దానవు... మవ్వ్యా సీసాను నోటికి చేర్చడం నేను మానేశాను. నిషా లేందే నటించడం రాదా? గొంతు పెగలదా? నా నటనను అందరూ మెచ్చుకుంటున్నారే - ఒన్స్‌మోర్‌లు కొట్టున్నారే ... నేను త్రాగుతున్నానా? లేదే! ఈ దురలవాట్లన్నీ మానుకుని పరిస్థితుల నర్థం చేసుకుని విశ్వేశ్వరయ్యలాంటి వాళ్ళతో సహకరించి సర్దుకపోతూంటేనే మనం నాటకాలు వేయగలుగుతాం. అలాంటప్పుడే ఆంధ్రసీమలో అనేకమంది విశ్వేశ్వరయ్యలు పుట్టుకొస్తారు. నాటకవృక్షం కళకళలాడుతూ కొత్త చిగుళ్ళు వేస్తూ మహావృక్షం అవుతుంది.

'సుభద్రా! ఇక జన్మలో నాటకాల గొడవ ఎత్తుకోను బాబు' అని విశ్వేశ్వరయ్య అన్నాడంటే ... మనలను పోషించే వాళ్ళల్లో ఒకరు కరువయ్యారన్నమాట— ఇలా అయితే మనం కొద్దిరోజుల్లో గుగ్గిళ్ళు అమ్ముకోవాల్సి వస్తుంది ... సారీ! మనం అన్నాను. మా మగవాళ్ళ... మీకేం అందం వుంది. అందాన్ని ఆరాధిస్తున్నామని కొనేవాళ్ళు చాలామంది వున్నారు...'

'సారధిగారూ!' ఉక్రోషంగా అంది సుభద్ర.

'ఏం? నేనేం తప్పన్నానా? చూడు సుభద్రా! స్త్రీ గౌరవంగా మనాలంటే డబ్బు ప్రధానంగాదు. శీలవతిగా ఉండాలి. మన ప్రాంతంలో అసలే మీలా వేషాలు వేసే స్త్రీలపై సదభిప్రాయం లేదు.

తీవ్రమైన బెణుకునొప్పి నిమిషాలలో పోయింది!



అమృతాంజనం
ప్రభావం వల్లనే!
బెణుకులు, జలుబులు, తలనొప్పి కండరాలనొప్పి—వీటిని చప్పున చల్లగా తగ్గించుకోండి. బాధగా ఉన్న చోటు మీద అమృతాంజనం రాయండి. వెంటనే గుణం ఇస్తుంది. 75 సంవత్సరాలపైగా ఇంటింటి దీపమై వెలుగుతోంది అమృతాంజనం! ఎప్పుడూ ఒక సీసా దగ్గిర ఉంచుకోండి. అమృతాంజనం ఆదాచేసే పెద్ద సీసాలలోనూ, చిన్న డబ్బాలలోనూ కూడా దొరుకుతోంది.
అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది. నొప్పులను, జలుబులను చప్పున, చల్లగా తగ్గిస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్,
మదరాసు - బొంబాయి - కలకత్తా
న్యూఢిల్లీ - హైదరాబాదు - బెంగళూరు

క్కడ మీ నటనాచాతుర్యానికి, గానానికి వన్స్‌మోర్‌లు కొట్టినా, బయట, అది—యిది—అంటూ బూతులు వాడుతూ అసహ్యంగా భావిస్తుంటారు.

నాకు తెలిసినంతలో ఒకామె ప్రోగ్రాం అయింతర్వాత డబ్బు కాశించి తొలిసారిగా మేనేజిమెంటువారిలో ఒకడికి పడక సుఖమిచ్చింది... కాని మేనేజిమెంటువారందరూ

# బాగుపడే దెప్పుడు?

ఒకరి తర్వాత ఒకరు ఆమెను భ్రష్టు పట్టించారు. అది మొదలు ఆమె నాటకాలాడ్డం మానేసింది. ఆంధ్రనాటక ప్రేక్షకులు ఒక మంచినటి నటనను చూసే అవకాశం పోగొట్టుకున్నారు. మరో ఆమె రెండువిధాల సంపాదిస్తూ విచ్చలవిడిగా విహరించి అనారోగ్యంతో, వళ్ళంతా పుట్టెడు రోగాలతో పతనమైపోయింది. నిరాశ్రయమై పోయి వీధివీధిన అడుక్కుతింటుందంటే నువ్వు ఆశ్చర్యపోతావు.

నువ్వు యిలా వుంటే నీకూ ఆ స్థితి తప్పక వస్తుంది. నువ్వు మంచి నటివి. అసలే ఆంధ్ర దేశంలో లేడీ 'ఆర్టిస్టులు తక్కువ... అందుకే నా బాధ. మనం నాటకరంగాన్ని వుద్ధరించేందుకు కంకణం గట్టుకోవాలి...ఇదంతా నీకెందుకు చెపుతున్నానంటే నీ బాగు కోసమే సుమా! కలకాలం ఆంధ్ర నాటక సీమలో నువ్వు ధ్రువతారగా వెలిగి పోవాలనే సోదరభావంతో యిదంతా చెపుతున్నాను...' అని ఆగాడు సారధి.

సుభద్ర సారధిని తీక్షణంగా చూసి విసురుగా వెళ్ళిపోయింది...

సారధి తాను వృధాగా యింతసేపూ ప్రయాసపడ్డాననుకొని బాధగా నవ్వుకుని ఒత్తిగిలి పడుకున్నాడు బద్ధకంగా, భారమైన మనస్సుతో. అక్కడ విశ్వేశ్వరయ్య చొక్కా లోపలి జేబులోనుంచి డబ్బు తీసి లెక్కపెట్టి హాయిగా నిట్టూర్చి ఓసారి మీసాలపై గర్వంగా చేయివేసి, డబ్బు భద్రపరిచాడు. తాను మహానటుణ్నని మురిసిపోతూ!

మరి అందరూ యిలా వుంటే ఆంధ్ర నాటక రంగం 'బాగుపడేదెప్పుడు?' సారధి లాంటి మహావ్యక్తులు ఎంతమంది కావాలో! ప్చ్!

* * *

(ఆంధ్రనాటక రంగం మరీ అధ్వాన్నంగా తయారైంది. యిలా తయారయ్యేందుకు ఎవరిలోవుంది లోపం? నటీనటులలోనా? కళా పోషకులలోనా? ప్రేక్షకులలోనా? లేక అందరిలో వుందా లోపం? మొత్తానికి అందరూ తప్పక తెలుసుకోవాలి! సరిదిద్దాలంటే ఏ ఒక్కడివల్లా వీలు కాదు. అందరిలో సంచలనం గలగాలి, మార్పు రావాలి. అప్పుడే ఆంధ్రనాటక కళామ తల్లి చిరునవ్వులు చిందిస్తుంది. అయితే ఆరోజు యెప్పుడో?') ●

సపట్
మలామ్
తామర, గజ్జి, విడుము
పాదములమీద మరియు వేళ్ల మధ్య పగుళ్లను పోగొట్టుటకు దివ్యమైనది.
SAPAT & CO., BOMBAY 2.
ఏజెంట్లు: ది ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్
బకింగ్‌హాంపేట, విజయవాడ—2.

మీ అందమైన శిరోజములకు పోషణ మరియు పుష్టి అవసరము

బెంగాల్ కెమికల్స్
కాంతరైడైన్ హేర్ ఆయిల్

నిడుపాటి నిగనిగలాడే, మృదువైన కేశములు పెరుగుటకు సహాయపడును. ముడి కి చేరనీయదు. రాలిపోవడం నిల్పును.
బెంగాల్ కెమికల్
కలకత్తా * బొంబాయి
కాన్పూరు * ఢిల్లీ